# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 360 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 23 డిసెంబర్ 2025


## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన



2లో

## అయ్యప్పస్వామికి వైభవంగా అభిషేకాలు



3లో

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం



2లో

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

### - ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోడీ



**పనాజి,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మిగతా2లో...



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### - 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో మిగతా2లో...

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

● మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు ● జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే
● కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి ● మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మిగతా2లో...



## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

### ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

### సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు మిగతా2లో...

## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన



2లో

# యువతకు వేదికగా జనసేన

## 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్



**గుంటూరు,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి-బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.



## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

### - ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు మిగతా2లో...

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు



2లో

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

● సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ ● వీసా దుర్వినియోగం అరికట్టడానికే అని వెల్లడి



2లో

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



2లో

# వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

# కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**పెద్దపల్లి,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..
# రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

**హైదరాబాద్,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము ఫార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

**హైదరాబాద్,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎండీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 2012 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

# ఇస్రో మరో భారీ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

# పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన

## - జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

# అయ్యప్పస్వామికి వైభవంగా అభిషేకాలు

**కన్నుల పండుగగా పడిపూజ మహోత్సవం**

**పడిపూజ దాతగా గీతాంజలి డిజి స్కూల్ చైర్మన్ వేములపల్లి జయశ్రీ సుబ్బారావు**

**మహా అన్నదాన దాతలుగా శ్రీ ధర్మశాస్త అయ్యప్ప మిత్రబృందం,ఇతర దాతలు**





**నర్సంపేట,డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ సిల్వర్ జూబ్లీ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ వైభవంగా జరిగింది. నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా సమక్షంలో నర్సంపేట పట్టణ గీతాంజలి డిజి స్కూల్ అధినేత వేములపెల్లి జయశ్రీ సుబ్బారావు, వేములపల్లి అపర్ణ రాహుల్ చౌదరి, బత్తుల రచన చౌదరి, లక్ష్మి బాలాజీ సాయి విశ్వనాథ్ కుటుంబ సభ్యులు పడిపూజ దాతలుగా ఉన్నారు.దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు.ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో మొదలై గణపతి హోమం కార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేయగా భక్తులు ఎంతగానో తరించిపోయారు. అయ్యప్ప స్వామిపైన వివిధ రకాల పుష్పాలతో సామూహిక పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయం పదునెట్టాంబడిపై కర్పూరలో వెలిగించగా జ్యోతిరూపంలో కనిపించగా ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమ్రోగింది.మండల పూజల్లో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం సోమవారం నాటికి 39 వ రోజుకు చేరుకున్న తరుణంలో అన్నదాతలుగా అయ్యప్ప దేవాలయ గురుస్వామి బోట్ల నాగరాజు ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్తా అయ్యప్ప మిత్రబృందంతో పాటు సాయి సుప్రీత కర్షన్,దొడ్డ సాయి భవన, లింగాల సంధ్య రణదీర్ రెడ్డి ఉన్నారు.**గజమాలతో సత్కారం** పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించిన దాతలు గీతాంజలి డిజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి జయశ్రీ సుబ్బారావు కుటుంబ సభ్యులను శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇరుకు కోటేశ్వర్ రావు, చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, మల్యాల ప్రవీణ్ కుమార్, మల్యాల రాజు,గురుస్వాములు సంజీవ రావు,బొట్ల నాగరాజు,యాదగిరి, రాయసాబ్,అంకూస్ గౌడ్,శ్రీధర్మశాస్తా అయ్యప్ప మిత్రబృందం, చంద్రమౌళి గౌడ్,భరత్,రాజు,కందుల శ్రీనివాస్ గౌడ్,మాలాదారులు,భక్తులు పాల్గొన్నారు.

---

## ఖానాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా దాసరి రమేష్ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం





**ఖానాపూర్ డిసెంబర్ 22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం గ్రామ ప్రజల ఆశీస్సులతో పంచాయతీ ఎన్నికల్లో దాసరి రమేష్ , ప్యానెల్ కు ఓట్ల రూపంలో సంపూర్ణ మద్దతు అందించి సర్పంచ్, ఉప సర్పంచ్ స్థానాలు అందించి ఖానాపురం గ్రామానికి బంగారు బాటలు వేసిన ప్రజలకు గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో అద్వైత సర్పంచ్ దాసరి రమేష్ ఉపసర్పంచ్ ఉప్పు రాజు వార్డు సభ్యులు కామిశెట్టి లక్ష్మి- సుధీర్, గుండ్లపల్లి విజయ్, భూక్య స్రవంతి- నవీన్, ఈలపొంగు కొమురమ్మ-కోటయ్య, ఎండి ఆజహర్, గుండ్లపల్లి మంజుల- నరసింహస్వామి లతో ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పార్టీలకు అతీతంగా పాలన అందిస్తానని, గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా గ్రామపంచాయతీ వేదికగా పరిష్కారం చూపబడతామని, గ్రామంలో నెలకొన్న సమస్యల కోసం ఫిర్యాదుల పెట్టె, రిజిస్టర్ సైతం ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు వీటి సమస్య పరిష్కారం కోసం బాధితుల ఇంటికే అధికారులు స్వయంగా వచ్చి పరిష్కారం చేసే బాధ్యత తీసుకుంటామని పాలకవర్గం తరపున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ కుమార్ రాజ్ పంచాయతీ సెక్రెటరీ సుప్రజ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ మాజీ సర్పంచులు వేజెల్ల ఉమామహేశ్వరరావు, తక్కలపల్లి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్, మాజీ ఎంపిటిసిలు మర్రి కవితా- రామస్వామి,బోడ భారతి- పూలు నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ పార్టీ నాయకులు తోటకూరీ కిషన్, డెంకల వెంకటేశ్వర్లు,వేజెల్ల కిషన్ రావు,కుంచారపు వెంకట్ రెడ్డి, వేములపల్లి సునీత, నీలం సాంబయ్య, కుందనపెల్లి వీరన్న, బోడ దేవా, తరాల శ్రీనివాస్, వడ్డే రాజశేఖర్, గంగాపురం రాజు, కందుల అఖిల్,రాగం సతీష్, కుందనపెల్లి శైలజ- సుధాకర్,మానపెల్లి వెంకన్న, రాగం సత్యం,పోశెట్టి, రెడ్డి నరసింహ రెడ్డి, మాటూరి కుమార్, యాకాంతం, పేరాల అనిల్, గులాం బాబా, నజీర్, యాకుబ్,నవీన్,రాజేందర్, తూనం నాగరాజు, వేములపల్లి పూర్ణచంద్రరావు, పరుచూరి నరేంద్ర, సురేష్, చలసాని రాము, కొంగర అర్జున్ రావు, నూనెల కుమార్, తోటకూరి కుమారస్వామి, దేవినేని రమేష్ బాబు, వల్లెపు శ్రీనివాస్, నామాల రవి, కుంచం వెంకన్న, ఆడెపు సదయ్య,ఉప్పు కిరణ్, మైనోద్దీన్, మోహినోద్దీన్, గుండ్లపెల్లి సదానందం, మడత బిక్షపతి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

---

## ములుగు జిల్లా ఏటూరు నాగారం గ్రామపంచాయతీ ప్రజలకు కాకులమర్రి కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు

**భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల ప్రేమకు జీవితాంతం రుణపడి ఉంటాం: కాకులమర్రి కుటుంబం**





**ములుగు జిల్లా , డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ములుగు జిల్లా పరిధిలోని ఏటూరు నాగారం గ్రామపంచాయతీ ప్రజలందరికీ కాకులమర్రి కుటుంబం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది. ఎన్నికల్లో అపూర్వమైన ఆదరణతో, భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రం మొత్తం ఏటూరు నాగారం వైపు చూసేలా చేసిన ప్రజల ప్రేమకు జీవితాంతం రుణపడి ఉంటామని కాకులమర్రి కుటుంబం స్పష్టం చేసింది.ఈ సందర్భంగా కాకులమర్రి కుటుంబం మాట్లాడుతూఏటూరు నాగారం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు.ప్రజలకు మరియు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఒకే విజ్ఞప్తి చేస్తూగ్రామపంచాయతీ పరిధిలో ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్య గ్రామపంచాయతీ పరిధిలో ఉంటే 24 గంటల్లో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఏటూరు నాగారాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజాసేవ కోసమే ఎన్నికల్లో పోటీ చేశామని చెప్పారు. గ్రామపంచాయతీని దోచుకోవడానికి గాని, దాచుకోవడానికి గాని తాము గెలవలేదని, అభివృద్ధి పథంలో నిలిపి రాష్ట్రస్థాయిలో ముందుండేలా చేయడమే కాకులమర్రి కుటుంబ లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమంగా అమలు చేస్తామని, ప్రజాసేవే తమ కర్తవ్యమని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా, ప్రజల అభిప్రాయాలు, సూచనలు, సలహాలతో పాటు గ్రామపంచాయతీ పాలకమండలి మార్గదర్శకత్వంలో అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి కాకులమర్రి లక్ష్మణ్ బాబు, శ్రీలతల ఆధ్వర్యంలో కొత్త బట్టలు అందజేయడం జరిగింది. ఇది గ్రామ సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపిందని గ్రామస్తులు అభినందించారు.చివరగా, ఇంత పెద్ద సంఖ్యలో వచ్చి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఏటూరు నాగారాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కాకులమర్రి కుటుంబం పిలుపునిచ్చింది.

---

## కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ నందు వాణిజ్య శాస్త్ర విభాగం వారిచే నిర్వహించబడిన సర్టిఫికెట్ కోర్స్‘







**హనుమకొండ,డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ నందు వాణిజ్య శాస్త్ర విభాగం వారిచే నిర్వహించబడిన సర్టిఫికెట్ కోర్స్“ వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలు“ యొక్క ముగింపు సమావేశం నేడు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ వాణిజ్య శాస్త్ర విభాగం సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని, చైతన్యవంతంగా ఉండాలని, అంతేకాకుండా అందరికీ చుట్టుప్రక్కల ఉన్న ప్రజలను, వినియోగదారులను చైతన్యవంతం చేయవలెనని తెలియజేసినారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ కోర్స్ కన్వీనర్ డాక్టర్ బైరి శ్రీనివాస్ సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించబడిన విధానాన్ని వివరించారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ వాణిజ్య శాస్త్ర విభాగం విద్యార్థుల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో స్వచ్ఛందంగా హాజరై అనేక మెలకువలునేర్చుకోవాలని తెలియజేసినారు. సర్టిఫికెట్ కోర్స్ కో కన్వీనర్ డాక్టర్ జె చిన్న కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో నిర్వహించబడే అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలియజేసినారు .వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ యాకూబ్, డాక్టర్ శివ నాగ శ్రీను ,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ జీకే కుమార్, డాక్టర్ వందన, డాక్టర్ సునీత, బాలచందర్, డాక్టర్ నవీన్ మరియు విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు.

## గ్రామపంచాయతీ ఏర్పడ్డక మొదటిసారి సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన కాక సుమతి





**ములుగు జిల్లా డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా లోని వాజేడు మండల కేంద్రము లో ధర్మారం గ్రామం చింతూరు గ్రామపంచాయతీ కి ఆమ్లెట్ విలేజ్ గా ఉన్న ధర్మారం గ్రామపంచాయతీ గా ఏర్పడ్డ కానుండి గతంలో సర్పంచ్ అభ్యర్థి లేక ఉపసర్పంచి మాత్రమే ఎన్నుకోవడం జరిగింది ఉపసర్పంచి పాలన తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగింది ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్ నుండి సర్పంచి ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పూర్తి పాలకమండలికి పరిపాలన కొనసాగించే అవకాశం వచ్చింది సోమవారం ఎంపీడీవో చరణ్ స్పెషల్ ఆఫీసర్ గా విచ్చేసి ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి కాక సుమతితో మరియు ఉపసర్పంచి బొల్లె సూర్య మరియు వార్డు సభ్యులు లింగాల నాగమణి గార అనసూర్య యాలం వరలక్ష్మి దుబ్బ భాగ్యలక్ష్మి గార సత్యనారాయణ చిడెం సునీత గార్లతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది 5వ వార్డు సభ్యురాలు పీర్ల రవళి ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడం గమనార్ధం ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు ప్రముఖులు తదితరులు పాల్గొనడం జరిగింది

## వైసీపీ కార్యకర్తల వికృత చేష్టలు

**● రెచ్చగొట్టే దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి ● టీడీపీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కర్ణాకర్, వనమా వాసు**







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మంలో వైసీపీ కార్యకర్తలు వికృత చేష్టలతో రెచ్చగొట్టే దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని టీడీపీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కర్ణాకర్, వనమా వాసు లు అన్నారు. ఖమ్మం నగరంలో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా వైసిపి పార్టీ అభిమానులు బైక్ ర్యాలీ చేస్తూ తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయానికి వచ్చి పార్టీ ఆఫీస్ ఆవరణలో జై జగన్ జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ వెకిలి చేష్టలు చేస్తూ అడ్డువచ్చిన వాచ్మెన్ ను అసభ్య పదజాలంతో దూషిస్తూ అతను ఇతర సిబ్బందికి ఫోన్ చేయబోగా సెల్ఫోన్ లాక్కొని బూతులు తిడుతూ వెళ్లి పోయారు. ఇలాం టి దుర్మార్గపు చర్యకు టిడిపి శ్రేణులు నిరసనగా పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రగా వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆదివారం ధర్నాకు దిగారు. అనంతరం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఇలాంటి నీచ రాజకీయ పరిణామాలు, రెచ్చగొట్టే దుర్మార్గులను కఠినంగా శిక్షించి పునరావృతం కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కర్ణాకర్, వనమా వాసు, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, మందపల్లి కోటేశ్వరరావు, మల్లెపాటి అప్పారావు, రాజేశ్వరి, మందపల్లి రజిని, నున్నా నవీన్, నాగండ్ల లక్ష్మణ్, నల్లమల శ్రీనివాస్, కూచిపూడి జై తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై పని చేయాలి

**- ప్రథమ పౌరులుగా గ్రామాభివృద్ధిలో ముందు ఉండాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. గ్రామ ప్రథమ పౌరులుగా ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. సోమవారం గంగాధర గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న, ఉప సర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులను సాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి సర్పంచులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సమస్యలను సర్పంచులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.

# మధురానగర్ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన వేముల భాస్కర్, పాలకవర్గం



**గంగాధర డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గము ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచి వేముల భాస్కర్ మరియు ఉపసర్పంచి తూము రాజు మరియు వార్డు సభ్యులందరూ ప్రమాణస్వీకారం చేసినారు. సర్పంచ్ వేముల భాస్కర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పినాడు. ఈరోజు నూతనంగా హైమాక్స్ లైట్ ప్రారంభం చేసినారు. ఇట్టి కార్యక్రమానికి మధురానగర్ గ్రామ ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేసినారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 59వ డివిజన్ మైనారిటీ నేత గులామ్ మొయినుద్దీన్

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని 59వ డివిజన్ ముకరంపురకు చెందిన మహమ్మద్ గులామ్ మొయినుద్దీన్ (అజీమ్) నిన్న రాత్రి 7గం.కు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో డిసిసి మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. వైద్యుల అంజన్ కుమార్ మొయినుద్దీన్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ ఇమ్రాన్, నాయకులు షాకీర్, ఆరీఫ్, మరియు డివిజన్ మత పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను చర్యల పట్ల ఆకర్షితుడైన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని మొయినుద్దీన్ ఈ సందర్భంగా తెలిపినారు.



# యునైటెడ్ ముస్లిమ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నికలు పెద్దపల్లిలో ఘనంగా నిర్వహణ





**పెద్దపల్లి డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ఎంబీ గార్డెన్‌లో యునైటెడ్ ముస్లిమ్స్ వెల్ఫేర్ సొసైటీని అధికారికంగా స్థాపిస్తూ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లికి చెందిన నాలుగు జమాతుల కమిటీలకు చెందిన 18 మంది ఫౌండర్ సభ్యులు పాల్గొన్నారు. సొసైటీకి అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మరియు కోశాధికారి హోదాలకు ఎన్నికలు నిర్వహించగా, శాంతియుత వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అస్లాం 1036 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఎం.డి. లయీక్ ఉల్లాహ్ మౌలానా, ప్రధాన కార్యదర్శిగా సైఫుల్లా ఖాన్ (తబ్రేజ్), కోశాధికారిగా మహమ్మద్ మిస్బాహుద్దీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు అస్లాం మాట్లాడుతూ, తన వంతు బాధ్యతగా ప్రజల కోసం మనస్ఫూర్తిగా కృషి చేస్తానని, వారి కష్టసుఖాల్లో తోడుంటానని తెలిపారు. సమాజానికి ఏ ఆపద వచ్చినా, ఏ సమయంలో అయినా సహాయానికి సిద్ధంగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. యునైటెడ్ ముస్లిమ్స్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సామాజిక, విద్యా, సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం ద్వారా పెద్దపల్లి ప్రాంతంలో ముస్లిం సమాజ ఐక్యతను మరింత బలపరచడమే తమ లక్ష్యమని ఫౌండర్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా యునైటెడ్ ముస్లిమ్స్ వెల్ఫేర్ సొసైటీ పెద్దలు, మజీద్ కమిటీ, ఎలక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే ప్రథమ ప్రాధాన్యం

**ఈశ్వరమాధారం నూతన సర్పంచ్‌గా కొలిశెట్టి శ్రీనివాస్ బాధ్యతలు**

**అభివృద్ధే ధ్యేయంగా ఈశ్వరమాధారంలో కొత్త పాలన**




**కూసుమంచి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కూసుమంచి మండలం ఈశ్వరమాధారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కొలిశెట్టి శ్రీనివాస్ సిపిఎం మద్దతుతో ఘన విజయం సాధించి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ఆయన స్పష్టమైన మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా కొలిశెట్టి శ్రీనివాస్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం సర్పంచ్ కొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ విజయం తన వ్యక్తిగత విజయంగా కాకుండా గ్రామ ప్రజల సమిష్టి ఆకాంక్షల ప్రతిబింబంగా భావిస్తున్నానన్నారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి, మంచి విద్యుద్దీకరణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఇకనుండి ప్రజల ఆకాంక్ష మేరకు ఈశ్వరమాధారంలో కొత్త పాలన కొనసాగుతోందని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడిగా కొలిశెట్టి శ్రీనివాస్‌కు గ్రామ ప్రజలు ఇచ్చిన మద్దతు ప్రశంసనీయం అన్నారు. గ్రామ పంచాయతీలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, అవినీతి లేని పాలన అందించాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం: తుంబూరు దయాకర్ రెడ్డి



**కూసుమంచి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేస్తూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఆయన సూచించారు. సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంతో పాటు కూసుమంచి మండలంలోని కూసుమంచి, జీళ్లచెరువు, ధర్మ తండా, గొరీలపాడు తండా, గంగబండ తండా గ్రామాల్లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను అభినందించి, శాలువాలు కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఎల్లప్పుడూ నిబద్ధతగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని దయాకర్ రెడ్డి తెలిపారు.

# కరీంనగర్ జగిత్యాల సిరిసిల్ల పెద్దపల్లి నాలుగు జిల్లాల ఓపెన్ వీకెండ్ ఫ్రెండ్లీ కప్ క్రికెట్ టోర్నమెంట్ 2025






**గంగాధర డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో గత 50 రోజుల నుండి జరిగిన టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు ఫైనల్స్ విక్రమ్ వైల్డ్ ఫైర్స్ గంగాధర క్రికెట్ అసోసియేషన్ మరియు కరీంనగర్ క్రికెట్ క్లబ్ మధ్య ఫైనల్ మ్యాచ్ కి టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ప్రారంభించారు. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కరీంనగర్ క్రికెట్ క్లబ్ మొదట బ్యాటింగ్ చేసిన విక్రమ్ వైల్డ్ ఫైర్స్ గంగాధర 20 ఓవర్లలో 160 పరుగులు చేయగా రెండోవ బ్యాటింగ్ చేసిన.కరీంనగర్ క్రికెట్ క్లబ్ 12.2 ఓవర్లలో 161 పరుగులు సాధించిన కరీంనగర్ జట్టు విజయం సాధించింది మొదటి బహుమతి 44444 రూపాయలు, రెండవ బహుమతి 22222 రూపాయలు,మరియు మూడోవ బహుమతి రాయల్ వేములవాడ నాల్గోవ బహుమతి సూఫ క్రికెట్ క్లబ్ వీరికి బహుమతులు అందజేసిన ముఖ్య నాయకులు. మధురానగర్ సర్పంచ్ వేముల భాస్కర్ ,గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న,ఉప్పరామాల్యల సర్పంచ్ ముద్దం నగేష్ ఉపసర్పంచ్ లు గాలిపల్లి శ్రీనివాస్ ,ప్రభాకర్, వార్డు మెబర్స్ ప్రణయ్,విక్రమ్ వైల్డ్ ఫైర్స్ ఓనర్ విక్రమ్,ప్రశాంత్ రెడ్డి ఎడ్ల అనిల్,శ్రీహరి,మిట్ట నర్సయ్య,పిట్టల ప్రశాంత్,ముద్దం అనిల్,గంట అనిల్,శ్రీకాంత్,బాచి,విజయ్ వివేక్ కట్ల శ్రీనువాస్,ఉప్పి,మరియు క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజకీయంతో పాటు సామాజిక సేవ చేసిన మహోన్నతుడు గడ్డం వెంకట స్వామి...

- చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం




**కరీంనగర్,డిసెంబర్22(పీసీబ్ల్యూ న్యూస్):**మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రి, మాజీ సి డబ్ల్యూ సి మెంబర్ సీనియర్ కాంగ్రెస్ నేత స్వర్గీయ గడ్డం వెంకటస్వామికి పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరై మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తోపాటు పలువురు నాయకులతో కలిసి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ సాధారణ దళిత కుటుంబంలో పుట్టి కార్యకర్త నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన గడ్డం వెంకటస్వామి శాసనసభ్యునిగా మంత్రిగా కేంద్రమంత్రిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఈ దేశానికి ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేసిన గొప్ప వ్యక్తిగా గుర్తింపు పొందినారు. రాజకీయంతో పాటు సామాజిక సేవ చేసిన మహోన్నతుడు వెంకట స్వామి, హైదరాబాద్ నడిబొడ్డులో పేద దళిత విద్యార్థుల కోసం అంబేడ్కర్ కళాశాలను స్థాపించడం జరిగింది. కార్మికుల కోసం దళితుల కోసం నిరంతరం పోరాడిన వెంకటస్వామి చూపిన బాటలో నేడు వారి తనయుడు గడ్డం వివేక్ వెంకటస్వామి, వినోద్ రాజకీయాలలో గొప్ప స్థానంలో ఉన్నారు, ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా మలిచిన గడ్డం వెంకటస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. అనంతరం నగరంలోని సి.ఎస్. ఐ చర్చిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, కొరివి అరుణ్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బానోతు శ్రావణ్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, లింగంపల్లి బాబు, వెన్నం రజిత రెడ్డి, కర్ర రాజశేఖర్,ఆకారపు భాస్కర్ రెడ్డి, వంగల విద్య సాగర్ ,మంద మహేష్, చింతల కిషన్, సిరికొండ శివప్రసాద్, మాదాసు శ్రీనివాస్, రాచర్ల పద్మ, జొన్నల రమేష్, కుంభాల రాజకుమార్, నాగుల సతీష్, స్వప్నశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆనందగిరి అయ్యప్ప ఆలయం నుండి అంజన్న ఆలయం కొండగట్టు వరకు....

**గంగాధర డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఈ రోజు ఉదయం 7:00 గం. లకు మధురానగర్. అయ్యప్ప ఆలయం నుండి పాదయాత్ర ప్రారంభం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆలయ ధర్మకర్త శ్రీరామ్ మధుకర్ గారిచే ప్రారంభం చేయడం జరిగింది. మతం, ఆధ్యాత్మికతలో ఈ యాత్ర గొప్ప నైతిక ప్రాముఖ్యత, ఇది ఒక పవిత్ర ప్రయాణం నమ్మకం, విశ్వాసం... దైవ భక్తి తో కూడిన ఈ యాత్ర లో హిందూ బంధువులు అందరూ పాల్గొని మానసిక ప్రశాంతత తో పాటు మోక్షాన్ని పొందగలరు. ఇట్టి కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్ర చేసి విజయవంతం చేసినారు.



# పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దండి...

## • నూతన పాలకవర్గాలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు







**మానకొండూర్,డిసెంబర్22(పిసిడబ్ల్యు న్యూస్):** పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ నూతన పాలకవర్గాలకు కోరారు. సోమవారం తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్, తిమ్మాపూర్, నుస్తులాపూర్, పోరండ్ల, పోలంపల్లి, నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీల పాలనా పగ్గాలు చేపట్టిన కొత్త పాలకవర్గాలు ప్రజాసమస్యల పరిష్కారంపైన, గ్రామాల అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చాలా గ్రామాల్లో విద్యార్థులు,యువకులు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని, చెడు వ్యసనాల బారినపడటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. సమాజంలో రోజురోజుకు జఠిలంగా మారుతున్న ఈ సమస్యపైన దృష్టి సారించిన వాటి నివారణకు గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అవసరమైతే ఇలాంటి విషయాలపై పోలీసుల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసికట్టుగా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాలకవర్గ సభ్యులంతా గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు గుర్తెరిగి మసలుకోవాలన్నారు. పంచాయతీ నిబంధనలు మేరకే పనులు చేయాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తూ ప్రజామోదం పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. **మహాత్మానగర్ లో...**మహాత్మానగర్ సర్పంచ్ గా పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ గా కేతిరెడ్డి ఎల్లారెడ్డి, వార్డు సభ్యులుగా నేదునూరి గంగరాజం, అడిశర్ల కనుకమల్లు, మునిగంటి స్పందన, ఎడ్ల అర్చన, బోయినపల్లి వెంకటేశ్, కన్నం రజిత, పొన్నాల లాస్య,రాచపల్లి సరిత, గూడ కమలాకర్ ప్రమాణం చేశారు. మండల పంచాయతీ అధికారి వి.సురేందర్ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధి అధికారి రాజీవ్ మల్హోత్ర, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, మహేష్,అట్ల అనిల్, రాచపల్లి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. **తిమ్మాపూర్ లో..**తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవిని గంకిడి లక్ష్మారెడ్డి మూడోసారి చేపట్టారు. సర్పంచ్ గా లక్ష్మారెడ్డితోపాటు, ఉప సర్పంచుగా పైడిపల్లి ఆంజనేయులు, వార్డు సభ్యులుగా చిలుకూరి రాజు, గంకిడి సంధ్య, నగునూరి రజిత, బొర్ర వంశీ, పోతరాజు స్వప్న, తమ్మనబోయిన నర్సయ్య, మాతంగి అంజయ్య, జక్కని నవ్య, చిలుకూరి మల్లమ్మ, కేతిరెడ్డి రజని, గడ్డి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. **నుస్తులాపూర్ లో...**నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ గా తుమ్మనపల్లి సంధ్య-శ్రీనివాస్ రావు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతోపాటు ఉప సర్పంచుగా గోగూరి అంజలి-నర్సింహారెడ్డి, వార్డు సభ్యులుగా నూనె సురేశ్ బాబు, వి.శ్రీనివాస్ రెడ్డి, దాడి మొండయ్య, రొడ్డ ఉజఫల,, ఆవుల నర్సయ్య, సిరిగినేని కొండల్ రావు, తమ్మనవేణి స్వరూప, అలువాల రాజేంద్రప్రసాద్, నగ్మా నౌషీన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధారపు శ్రీనివాస్, గోగూరి నర్సింహారెడ్డి, శ్రీగిరి రంగారావు, కొత్త రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పోరండ్ల లో ...**పోరండ్ల సర్పంచ్ గా అసోద శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా నీలం ఓదెలు, వార్డు సభ్యులుగా గడ్డం రమేశ్, పార్నంది అనూష, వెల్ది పద్మ, బత్తిని రమ్య, పాటకుల చొక్కయ్య, తోడెంగ శ్రావ్య, కిన్నెర భూమయ్య, జంగిటి వంశీ, అసోద రాజయ్య, మోరపల్లి సరోజన,నాంపెల్లి సత్తయ్య ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పోలంపల్లిలో..**పోలంపల్లి గ్రామ సర్పంచ్ గా గుంటి లావణ్య-మల్లేశం, ఉప సర్పంచ్ గా మెరుగు మోహన్, వార్డు సభ్యులుగా మంథని రాజమణి-సంపత్, న్యాలం అజయ్, కనుకం కొమురయ్య, ఖమ్మం కృష్ణ, పోలు సంపత్, ఆకుల రాములు, వెంగళ ఎల్లేష్, గుంటి మల్లీశ్వరి-బీరయ్య, ప్యాట మానస-ఎల్లస్వామి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేశం, పార్టీ నాయకులు రాధాకిషన్ రావు, బుడిగె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టుల నిరసన సక్సెస్

**అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకు జర్నలిస్టుల అరెస్టు తప్పలేదు**

**జిహెచ్ఎంసిలో విజిలెన్స్ అధికారులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారా.?**

**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి**

**కమిషనర్‌ను తప్పుతోవ పట్టిస్తున్న టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారులు**

**మేము అవినీతి అక్రమాలు చేస్తే ఎవరు చర్యలు తీసుకోలేరని సవాల్ విసిస్తున్న సర్కిల్ అధికారులు**

**అవినీతి అక్రమాలు చేసే అధికారులు సేఫ్.. ప్రశ్నించే జర్నలిస్టులకే బెదిరింపులు, అక్రమ కేసులు**

**మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి.. కాంగ్రెస్ వచ్చింది అవినీతి భారీగా పెరిగిపోయింది**

**అవినీతి అక్రమాలపై మా పోరాటం ఆగదు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులు**






**హైదరాబాద్ డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను కట్టడి చేయాలని అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జర్నలిస్టును బెదిరించడంతోపాటు దూషించిన ముషీరాబాద్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు పై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులు ఏకమై సోమవారం ఉదయం 11 గంటలకు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ అవినీతి అక్రమాలపై రాసి రాసి అలసిపోతున్నామని ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో క్రింది స్థాయి ఉద్యోగులు, అధికారులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోకుంటే ఇక ఎవరు చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు ఓ జర్నలిస్ట్ వివరణ కోరగా ఆయన బెదిరించడంతోపాటు, దూషించడం ఎంతవరకు సమంజసమని ఈ విషయం పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇదే కాకుండా అక్రమ నిర్మాణాలపై వార్తలు రాస్తున్న రిపోర్టర్ల పై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని అవినీతి అక్రమాలను కట్టడి చేయలేనప్పుడు మున్సిపల్ చట్టం ఎందుకని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలతో ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ హస్తవ్యస్తంగా మారిందని భవిష్యత్తులో పెను ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం అసలు విధులు నిర్వహించడం లేదా.? అందుకోసమే అక్రమ నిర్మాణాలు ఇలా పెరిగిపోతున్నాయన్నారు. అవినీతి అక్రమాలకు సపోర్ట్ చేసే అధికారులకు ఉన్నంత సపోర్ట్ అవినీతి అక్రమాలను ప్రశ్నించే ప్రజలకు రిపోర్టర్లకు లేదన్నారు. అక్రమాలు చేసి కోట్లు సంపాదించి ప్రశ్నించిన వారిపై అక్రమా కేసులు పెట్టడం ఆనవాయితీగా మారిందని దీనిపై స్పందించవలసిన ప్రతిపక్ష నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండి ఎవరికి ఉపయోగమని ప్రభుత్వాన్ని ప్రజల ప్రక్షాళన ప్రశ్నించ లేనప్పుడు మరి ప్రతిపక్ష నాయకులు ఎలా అవుతారో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది జర్నలిస్టులేనని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అవినీతి అక్రమాలను ప్రశ్నించి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. **జర్నలిస్టుల అరెస్ట్..** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులను అరెస్టు చేసి సైఫాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. జిహెచ్ఎంసిలో కోట్లల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులను అరెస్టు చేయడం సమంజసం కాదని దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనే పూర్తిస్థాయి విచారణ చేపించాలని ముఖ్యంగా ఏసీబీ అధికారులచే టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ అధికారుల తో పాటు డిప్యూటీ కమిషనర్ల అవినీతిపై ఏసీబీ విచారణ చేయాలని జర్నలిస్టులు కోరారు. **అరెస్టులు ఖండిస్తున్నాం.. తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం.. భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్..** అవినీతి అక్రమాలను కట్టడి చేయమన్నందుకు జర్నలిస్టులను అరెస్టు చేయడం ఏమిటని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు, భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ ప్రశ్నించారు. మరి అధికారులు అవినీతి అక్రమాలు చేస్తే ఎవరు ప్రశ్నించాలని ప్రతిపక్షాలు చేయవలసిన బాధ్యత జర్నలిస్టులు చేస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతుందని ప్రశ్నించారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టిన జర్నలిస్టులను అరెస్టు చేసిన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వానికి చేతనైతే జర్నలిస్టులు రాసిన సమస్యలపై అవినీతి అక్రమాలపై ప్రభుత్వ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్







**నర్సంపేట డిసెంబర్ 22(పీసీడబ్ల్యూన్యూస్):** ఈ నెల 20,21వ తేదీలలో విశాఖపట్నంలో జరిగిన 34వ ఇంటర్నేషనల్ వాకర్స్ కన్వెన్షన్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది..డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ 2019వ సంవత్సరం నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, వాకర్స్ ఇంటర్నేషనల్ లో బాధ్యుడిగా కొనసాగుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గా, క్యాబినెట్ సెక్రటరీగా మరియు ఎన్నో ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వారి యొక్క సేవలను గుర్తించిన వాకర్స్ ఇంటర్నేషనల్ వారు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ఎన్నిక కావడానికి కృషిచేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా,రవిరాజు కి, వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దేశిని లక్ష్మీనారాయణ గౌడ్‌లి కి, తడక కుమారస్వామి కి, ఎల్ల గౌడ్ కి, జంగా గోపాల్ రెడ్డి కి మరియు వాకర్స్ అసోసియేషన్ బా ధ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజులలో వాకర్స్ ఇంటర్నేషనల్ నుండి ఎన్నో ప్రజాయుత సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని, వాకర్స్ ఇంటర్నేషనల్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## కాటేపల్లి కిరణ్‌ను పరామర్శించిన మైనార్టీ జిల్లా నాయకులు



**కల్లూరు, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ ను కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ బాజీ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విషయాలు పై జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరిగిందని అన్నారు. స్నేహానికి మారుపేరుగా ఒక కుటుంబ సభ్యులుగా ఉండే కిరణ్ ను దేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రెహ్మత్ , ముస్లిం మైనార్టీ నాయకులు, వద్ర కాలనీ నాయకులు దుర్గారావు పరామర్శించి ఆరోగ్యానికి సంబంధించిన తగు సూచనలు చేశారు.

## ఎంఈఓగా చరణ్ సింగ్ బాధ్యతలు స్వీకారణ



**ఖానాపూర్ డిసెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండల విద్యాధికారిగా మాలోత్ చరణ్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,వివిధ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, ఎంఆర్ సి కార్యాలయం ఉద్యోగులు చరణ్ సింగ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామ్, ఆరిఫ్ హుస్సేన్, కుమారస్వామి, మంజుల, రాజశేఖర్, పెండెం భాస్కర్, భిక్షపతి, రామ్మోహన్ రావు, మల్లయ్య,సుజన ప్రసాద్ రావు, రవీందర్, జేతురాం నాయక్ , రాజు, భాస్కర్ కార్యాలయం ఉద్యోగులు శశిధర్, రజని, రమేష్,భాస్కర్, శ్రీను, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం





**ములుగు జిల్లా డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ మమత పంచాయతీ పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు చిన్ననాటి నుండి విద్యాబుద్ధులు నేర్చుకున్న శిష్యుడు ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ ని సన్నిహితుడు సర్పంచ్ జోగనాయక్ ని సత్కరించి అలింగనం చేసుకొని శిష్యుడు శ్రీకాంత్ ఎదుగుదలకు ఆనందభాష్పాలు రాల్చిన గురువర్యులు శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి నామవరపు విజయలక్ష్మి వెంకటేశ్వర్లు దంపతులు పాలకవర్గానికి శాలువాలతో సత్కరించారు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామంలోని పుర ప్రముఖులు మహిళలు పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో విజయాత్ర చేశారు

# గ్రామ అభివృద్ధే ప్రథమ కర్తవ్యం

- రాజారాం సర్పంచ్ మందుల అరుణ ఈదయ్య
- ఆభివృద్ధే ధ్యేయంగా రాజారాంలో కొత్త పాలన



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం రాజారాం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మందుల అరుణ ఈదయ్య కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఘన విజయం సాధించి పదవీ బాధ్యతలను సోమవారం చేపట్టారు. ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ఆమె స్పష్టమైన మెజారిటీతో గెలుపొందారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన సర్పంచ్‌గా మందుల అరుణ ఈదయ్య అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై శు భాకాంక్షలు తెలిపారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం సర్పంచ్ మందుల అరుణ ఈదయ్య మాట్లాడుతూ.. ఈ విజయం తన వ్యక్తిగత విజయంగా కాకుండా గ్రామ ప్రజల సమిష్టి ఆకాంక్షల ప్రతిబింబంగా భావిస్తున్నానన్నారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి, మంచి విద్యుద్దీకరణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఇకనుండి ప్రజల ఆకాంక్ష మేరకు రాజారం గ్రామంలో కొత్త పాలన కొనసాగుతోందని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకురాలిగా మందుల అరుణ ఈదయ్య కి గ్రామ ప్రజలు ఇచ్చిన మద్దతు ప్రశంసనీయం అన్నారు. గ్రామ పంచాయతీలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, అవినీతి లేని పాలన అందించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తా..: నూతన గ్రామ సర్పంచ్ జినుగు



**కల్లూరు, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :**గ్రామ సమస్యలపై దృష్టి సారిస్తానని గ్రామపంచాయతీ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు అన్నారు.మండల పరిధిలో చెన్నూరు గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటలకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ సొసైటి అధ్యక్షులు పాలెపు రామారావు నివాసం నుండి తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకుల వేదమంత్రాల నడుమ నూతన గ్రామ సర్పంచ్ గా గ్రామ కార్యదర్శి జినుగు శ్రీనివాసరావు తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పాలక మండలి సభ్యులు తో కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు పాలెపు రామారావు సహాయ సహకారంతో నాకు ఈ అవకాశం దక్కిందని ఇట్టి అవకాశాన్ని కలిగిందని వారి నమ్మకం వమ్ము చేయకుండా గ్రామంలో అందర్నీ కలుపుకుంటూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో ఏటువంటి సమస్యనైనా రామారావు దృష్టి తీసుకు వెళ్లి వెనువెంటనే అట్టి సమస్యపై పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తానని నాకిచ్చిన అవకాశాన్ని తూచా తప్పకుండా అనునిత్యం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య పాలెపు రామారావు అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, చింతలపాటి చెన్నారావు, మాదల వెంకటేశ్వరరావు, మాదల వెంకటయ్య, మాదల రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ ఆకుల మల్లేష్ ప్రమాణస్వీకారం



**మల్లంపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఆకుల మల్లేష్ శనివారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రమాణస్వీకారం అనంతరం సర్పంచ్ ఆకుల మల్లేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఓటు వేసిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, త్రాగునీటి సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు కూడా ప్రమాణస్వీకారం చేసి, సర్పంచ్‌తో కలిసి గ్రామ అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనగర్ గ్రామంలో నూతన పాలనపై ప్రజల్లో ఆశలు పెరిగాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# కట్టా ధనమ్మ అను నేను

- గ్రామ క్షేమాభివృద్ధికి కృషి చేస్తా







**కల్లూరు, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామ క్షేమాభివృద్ధి కోసం నా భర్త మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ సహాయ సహకారాలతో నిరంతరము కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ అన్నారు.మండల పరిధిలో పోచవరం గ్రామానికి చెందిన మధిర మాజీ శాసనసభ్యులు దివంగత కట్టా వెంకట నరసయ్య సుగుణమ్మ దంపతుల పెద్ద కుమారుడు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ వారి సతీమణి కట్టా ధనమ్మ సోమవారం తన నివాసం నుండి కోలాటాలు అభిమానుల నడుమ గ్రామపంచాయతీ కార్యాలయంకు ర్యాలీగా చేరుకొన్నారు. ఈ గ్రామ స్పెషల్ ఆఫీసర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నా భర్త సహకారంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడంతో పోచవరం గ్రామ ప్రజలు అఖండ మెజారిటీతో నాకు విజయాన్ని కల్పించారని అన్నారు. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని అన్నారు. మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని 70 స్తంభాలకు ఎల్ఈడి బల్బులు ప్రతి విద్యుత్తు స్తంభానికి అమర్చి అనునిత్యం విద్యుత్తు వెలిగేలా కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరిని కలుపుకొని అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధి కోసం నూటికి నూరు శాతం శ్రమిస్తానని స్పష్టం చేశారు. ప్రమాణస్వీకారం మహోత్సవ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సర్పంచును పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, సిపిఎం డివిజన్ నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు, కార్యకర్తలు, అభిమానులు,కట్టాఅజయ్ కుమార్ ప్రధాన అనుచరులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే నా ఆశయం

- ప్రమాణ స్వీకార మహోత్సవంలో పోట్రు









**కల్లూరు, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామ అభివృద్ధి నా ఆశయమని గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలో ఎర్ర బోయినపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలో గ్రామ సర్పంచ్ గా పోట్రు శ్రీనివాసరావు ను గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రత్యేకమైన పూజా కార్యక్రమం నిర్వహించి వేదమంత్రాలతో సర్పంచ్ సీట్ లో ఆసీనులయ్యారు. గ్రామ సర్పంచ్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ కుసునూరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్, సింగిశాల ప్రసాద్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సర్పంచి తో పాటు, ఉప సర్పంచ్, పాలకవర్గం ప్రమాణస్వీకారం అనంతరం వారిని మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయటమే నా ప్రధాన లక్ష్మం అని ప్రజలను అనేకమైన ఇబ్బందులు గురిచేస్తున్న కోతులను వెంటనే గ్రామం నుంచి తరలించే కార్యక్రమం మొట్టమొదట చేపడతానని గ్రామ ప్రజలకు తెలియజేశారు. నా గెలుపుకు కారణమైన ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, నా తనయులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి, ఉప సర్పంచ్ కేక్ కట్ చేసి గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోట్రు కిరణ్, మాజీ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్, సింగిశాల ప్రసాద్, కుసునూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పోట్రు శ్రీనివాసరావు, పోట్రు శ్రీకాంత్, పోట్రు ప్రకాష్, నల్లగట్ల ప్రకాష్, నల్లగట్ల మాధవరావు, దోమతోట్టి పకీర్, పలువురు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో నూతన గ్రామపంచాయతీ సర్పంచుల ప్రమాణ స్వీకారం

## - సర్పంచులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన భూక్య జంపన్న

**ములుగు,డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలో ఈరోజు నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు నూతన సర్పంచులను భూక్య జంపన్న మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచుల్లోఏటూరు నాగారం గ్రామపంచాయతీ సర్పంచులుగా గౌరవ శ్రీ కాకులమర్రి శ్రీలత – లక్ష్మణ్ బాబు,తాడ్వాయి గ్రామపంచాయతీ సర్పంచులుగా గౌరవ శ్రీమతి ప్రవళిక – సురోజ్ రెడ్డి,బిరెల్లి గ్రామపంచాయతీ సర్పంచులుగా గౌరవ శ్రీ విజయ – చంద్రం,రాంనగర్ గ్రామపంచాయతీ సర్పంచులుగా గౌరవ శ్రీమతి పోరిక సరిత – శ్రీనివాస్,కాటాపురం గ్రామపంచాయతీ సర్పంచుగా గౌరవ శ్రీ దిడ్డి రామ్మోహన్ రావు,బరిగాలోనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచుగా గౌరవ శ్రీ రాజేందర్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న ప్రతి సర్పంచును ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను చివరి వ్యక్తి వరకు తీసుకెళ్లాలని సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు మాట్లాడుతూప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజల సహకారంతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని నూతన సర్పంచులకు శు భాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లాలో గ్రామపంచాయతీల స్థాయిలో అభివృద్ధికి ఇది మంచి ఆరంభమని పలువురు అభిప్రాయపడ్డారు.



# చంద్రుపట్ల సర్పంచ్ దంపతులను సన్మానించిన ప్రముఖ న్యాయవాది



**కల్లూరు, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో చంద్రుపట్ల గ్రామ పంచాయతి సర్పంచుగా ఘన విజయం సాధించిన కాటంనేని విజయలక్ష్మి వెంకటేశ్వరరావు దంపతులను ఖమ్మం జిల్లా ప్రముఖ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాటమనేని రమేష్ చంద్రుపట్ల లో స్వగృహమునందు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఉపసర్పంచ్ అయినా పైళ్ల రాధాకృష్ణ, వార్డు సభ్యులు వల్లభనేని రవి, నరసింహారావు లను కూడా ఘనంగా సన్మానించి అభినందనలు తెలుపుతూ పరిపాలనలో న్యాయపరమైన సందేశాలు ఉంటే తను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లభనేని భాస్కరరావు, వల్లభనేని శ్రీను, దొడ్డపునేని రవి, కొమ్మినేని రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు... దైవజనులకు దుప్పట్లు పంపిణీ





**తల్లాడ, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాద్ తండ్రి దైవజనులు మేకల ఆండ్రూస్ మెమోరియల్ సర్వీస్, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి మేకల ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ పి ఎనోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ దైవజనులు మేకల ఆండ్రూస్ సేవ పరిచర్యను గూర్చి కొనియాడారు. దైవ సేవకులు చేసిన పరిచర్య వారి పిల్లలు సేవ చేయుటకు ద్రోహదపడిందని వారి ఆశీర్వాదానికి కూడా కారణమైందని తెలిపారు. సెమీ క్రిస్మస్ ను ఉద్దేశించి అద్భుతమైన వాక్యమును అందించారు. అనంతరం సేవకులకు ప్రేమ విందు ఏర్పాటు చేసి, విలువైన దుప్పట్లు ఎనోష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి మండల అధ్యక్షులు పాస్టర్ కెనడి రాజు, తల్లాడ మండల టిసిసి అధ్యక్షులు టి. సాల్మన్ రాజ్, కె వి ఇశ్రాయేలు, జి దేవసహాయం, ఎ సాల్మన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాద్ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన దైవజనులందరికి మా హృదయపూర్వక వందనములు తెలియజేసారు.

# గ్రామ అభివృద్ధికి శక్తికి మించి పని చేస్తాం







## భారీ జన సందోహంతో విజయోత్సవ ర్యాలీ

## కదిలిన జన ప్రభంజనం

## మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

**తల్లాడ, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో శక్తికి మించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గోడ్ల ప్రభాకర్ అన్నారు. అన్నారుగూడెంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గొడ్ల ప్రభాకర్ అఖండ విజయంతో పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కదిలిన జన ప్రభంజనంతో కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో ఈ విజయోత్సవ ర్యాలీని చేపట్టారు. తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ మహా ర్యాలీ కనీవిని ఎరగని రీతిలో పరిసర ప్రాంత ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభిమానులు, దొడ్డ శ్రీనివాసరావు అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన అభినందన సభలో నాయకులు మాట్లాడుతూ మాపై విశ్వాసం ఉంచి గ్రామాభివృద్ధికి అడుగులు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. మీ నమ్మకాన్ని వమ్మి చేయకుండా గ్రామ అభివృద్ధే ధ్యేయంగా మా శక్తికి మించి కష్టపడి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు పాటుపడతామని తెలియజేశారు. కుల మతాలు, పార్టీ విభేదాలు, వర్ణ వివక్షలు లేకుండా కష్టపడి పని చేస్తామని మాట ఇస్తూ మీ అందరి ఆదరాభిమానాలకు మరొకసారి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమోహన్ రెడ్డి, బాలపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కోసూరి ధనలక్ష్మి, తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్నబ్బాయి, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అన్నారుగూడెం గ్రామ సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్), సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, టిడిపి నాయకులు దుగ్గినేని వెంకటయ్య, బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు, పొన్నం కృష్ణయ్య, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, సుంకర రోశయ్య, రాజారావు, పులి నరసింహయ్య,గోన వీరయ్య, షేక్ బాబు, మాగం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధికంగా పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన నూతన గ్రామ పంచాయతీ సర్పంచులకు, సభ్యులకు ఘన సన్మానం

- **నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి**





**ములుగు జిల్లా డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధ-సుదర్శన్ మచ్చాపూర్ గ్రామ సర్పంచ్ జంపాల ప్రభాకర్ సోమలగడ్డ గ్రామ సర్పంచ్ తట్ర నాగమణి-భీమయ్య ఉప సర్పంచ్ పోలబోయిన లింగరాజు బుస్సాపూర్ గ్రామ సర్పంచ్ పాలెం యాదగిరి గార్ల ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొని వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా పని చేస్తూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ మండల నాయకులు తేళ్ల హరిప్రసాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్ చల్వాయి గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్ నాయకులు కాసర్ల రాంబాబు దేవరపల్లి మల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ యూత్ నాయకులు తాటి శ్రీను వికాస్ గ్రామ నాయకులు గుండె సమ్మయ్య వెంకట రెడ్డి సామిరెడ్డి బోనగాని సారయ్య గౌడ్ బిక్షపతి చుక్క కొమురయ్య మహేష్ ఈదుల రవీందర్ బిజ్జ సురేష్ ఉప్పలయ్య బొబ్బల సత్తి బొల్లం వెంకటేష్ చుంచు రమణ మహిళలు సాంబలక్ష్మీ లతా వసంత సుశీల శారద మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# అపజయాలు గుణపాఠంగా విజయాలను సోపానం వేసుకోండి






## బల్లేపల్లి ఎస్.ఎఫ్.ఎస్ పాఠశాలలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్యార్థులు అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలకు సోపానం వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. అనేక అపజయాల నుంచి గుణపాఠం నేర్చుకుని రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టారని, అదేవిధంగా మన ఇస్రో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కూడా రెండు అపజయాల తర్వాత మాత్రమే చంద్రయాన్ 3 తో విజయం సాధించి చంద్రునిపై మన శాటిలైట్ దింపగలిగామని వివరించారు. స్థానికంగా లభించే పరిసరాల నుంచి ప్రపంచం మానవాళిని రక్షించే పెన్సిలిన్ తయారు చేసిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గురించి వివరిస్తూ పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యపరిష్కారాల దిశగా వారి ఆవిష్కరణలు ఉండాలని సూచించారు. 900 మంది విద్యార్థులతో ఎగ్జిక్యూటివ్ ప్రదర్శింపచేసి, పదిహేను వేల మందికి పైగా విద్యార్థులు వీక్షించిన సైన్స్ ఫెయిర్ ను అందించిన జిల్లా విద్యాశాఖను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి థీమ్ నుండి సీనియర్ విభాగంలో, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ రెండు రోజులలో హాజరైన 4500 మంది విద్యార్థులకు భోజనాన్ని, ఆప్యాయ అతిధ్యాన్ని ఇచ్చి, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వారు అందరి మన్ననలు పొందారు. అనంతరం విజేతలకు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకుముందు మధ్యాహ్నం సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ను వైరా శాసనసభ సభ్యులు రాందాస్ మాలోత్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. అనేక ప్రదర్శనలు తిలకించి, వారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా సైన్స్ అధికారి ప్రభాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి గ్రామ పాలకవర్గం ప్రమాణస్వీకారం



**మల్లంపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాద శ్యామ్ రావు సర్పంచ్‌గా, కంచం సురేష్ ఉప సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేశారు. అలాగే వార్డ్ మెంబర్లు కూడా తమ పదవులకు ప్రమాణం చేశారు. ఎం.డి. రహీముద్దీన్ (ఎంపీఈవో) నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం నూతన పాలకవర్గం గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ కార్యాలయాల బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని నూతన పాలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కరీంనగర్‌లో మీడియా సమావేశం: బీఆర్ఎస్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర విమర్శలు



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని స్థానిక R&B గెస్ట్ హౌస్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సుడా ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పు స్పష్టంగా వెల్లడైందని అన్నారు. మార్పును కోరుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండేళ్ల పాటు ఫామ్‌హౌస్‌కే పరిమితమై ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. అసెంబ్లీలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించినప్పటికీ, ఇరిగేషన్ అంశంపై చర్చ జరిగినప్పుడు కేసీఆర్ హాజరుకాలేదని గుర్తు చేశారు. అదే విధంగా ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లులపై చర్చలకు కూడా ఆయన రాలేదన్నారు. ప్రజలను అవహేళనగా మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు పార్టీ ఉనికి ప్రమాదంలో పడటంతో బయటకు వచ్చి మాట్లాడుతున్నారని ఆరోపించారు. గత పాలనలో రాష్ట్ర బడ్జెట్‌ను విచ్చలవిడిగా దుర్వినియోగం చేశారని తీవ్రంగా విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి పదవిపై వ్యక్తిగతంగా మాట్లాడటం సరికాదని, ఎవరి దయదాక్షిణ్యాలతోనూ తాను పదవిలో కూర్చోలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు అహంకారం ఎక్కువగా ఉందని, హరీశ్‌రావు బాధ్యతలేని వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

# బజ్జుతండ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారం బాధ్యతలు స్వీకారణ



**నర్సంపేట డిసెంబర్ 22,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండలం,బజ్జుతండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ,నల్లబెల్లి మండల పార్టీ మరియు గ్రామ ప్రజలు,యూత్,గ్రామ ఉద్యోగస్తులు, సబ్బండ వర్గాల ఆశీస్సులతో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన జాటోత్ రవి చిన్న అను నాపై నమ్మకంతో అత్యధిక ఓట్ల మెజార్టీ ఇచ్చి, అఖండ విజయాన్ని అందించిన బజ్జుతండ గ్రామ ప్రజలకు,శ్రేయోభిలాషులకు, అక్కా చెల్లెలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బజ్జుతండ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజల ఆశీర్వాదంతో బజ్జుతండ గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకారం చేయుచున్నాము. ఇట్టి పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అన్నీ పార్టీల నాయకులు,ఆప్తులు,ప్రజలు, కార్యకర్తలు,మిత్రులు, శ్రేయోభిలాషులు, వ్యాపారస్తులు,రైతులు,మహిళలు,యువకులు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు హాజరై మమ్ములను ఆశీర్వదించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నాను. ఉదయం 8:30 నుండి 9:30 గంటల మధ్యలో కార్యాలయం లో పూజ కార్యక్రమం అనంతరం 10:00గంటలకు పదవీ ప్రమాణ స్వీకారం,సర్పంచ్ గా పదవి బాధ్యతలు స్వీకరణ.అనంతరం గ్రామ పంచాయతీ పాలకవర్గం సమామావేశం. జాటోత్ రవి చిన్నరాథోడ్ సర్పంచ్ బజ్జుతండాగ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం ఈ కార్యక్రమం లొ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బాలోత్సవంలో విజ్ఞాన్ విజన్ విద్యార్థుల ప్రతిభ

● ఆకట్టుకున్న ఫోక్ సాంగ్ ప్రదర్శన





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని సింగరేణి హైస్కూల్ గ్రౌండ్లో ఈ నెల 20న నిర్వహించిన బాలోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఫోక్ సాంగ్ ప్రదర్శనలో ఖమ్మంలోని విజ్ఞాన్ విజన్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 6వ తరగతి చదువుతున్న పెంటి సాయి వర్షిత విద్యార్థిని అందరినీ ఆకట్టుకుంది. ఫోక్ సాంగ్ లో పాల్గొన్న వారిని విజ్ఞాన్ విజన్ స్కూల్ కరస్పాండెంట్ జాబిశెట్టి పాపారావు అభినందించారు. ఫోక్ సాంగ్ లో పాల్గొని బహుమతి పొందిన వారిని ఇల్లందు ఎంఎల్ఎ కోరం కనకయ్య అభినందించారు.

# ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ కిట్స్ పంపిణీ



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా కరీంనగర్ పట్టణంలో మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్ కిట్లను, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆదేశాల మేరకు సోమవారం.. ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో మాజీ కార్పొరేటర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు రాఫీయ సుల్తాన ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులకు పంపిణీ చేశామని రెండవ విడతలో మరిన్ని గ్యాస్ కనెక్షన్ కిట్లను పంపిణీ చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. అశోక్ నగర్ డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్లా ఆసిమ్, గ్యాస్ కనెక్షన్ పొందిన లబ్ధిదారులు, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే ప్రథమ ప్రాధాన్యం

## రామడుగు నూతన సర్పంచ్‌గా మహమ్మద్ మెయి జ్ బాధ్యతలు స్వీకరణ





**రామడుగు, 22 డిసెంబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగులో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ప్రమాణ స్వీకారం ఎంపీడీవో రాజేశ్వరి మరియు కార్యదర్శి శ్రీనివాస్ లు సర్పంచ్ వార్డ్ మెంబర్లకు ప్రమాణస్వీకారం చేయించారు. రామడుగు సర్పంచ్ మె యిజ్ మాట్లాడుతూరామడుగు ప్రజల విజయం తన వ్యక్తిగత విజయంగా కాకుండా గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి, మంచి విద్యుద్దీకరణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఇకనుండి ప్రజల ఆకాంక్ష మేరకు . అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. మహమ్మద్ మె యి జ్ గ్రామ ప్రజలు ఇచ్చిన మద్దతు ప్రశంసనీయం అన్నారు. గ్రామ పంచాయతీలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, అవినీతి లేని పాలన అందించాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి ఎంపీఓ శ్రవణ్ కుమార్ కార్యదర్శి డి శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అన్ని కుల సంఘాలుయువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారం

**సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందితో ఘనంగా ప్రారంభమైన పాలన**



**తాడ్వాయి,22 డిసెంబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అధికారికంగా కొలువుదీరారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారిలో సర్పంచ్, ఉపసర్పంచ్, అన్ని వార్డు సభ్యులు, అలాగే గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ, కారోబార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార అనంతరం గ్రామ అభివృద్ధి, ప్రజాసేవపై సమగ్ర చర్చ జరిగింది.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని, గ్రామ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు మాట్లాడుతూగ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసి కాటాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు.పంచాయతీ సెక్రెటరీ, కారోబార్ మరియు సిబ్బందిగ్రామపంచాయతీ పాలకవర్గంతో సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తిస్తామని, గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కాటాపూర్ గ్రామపంచాయతీలో నూతన పాలనతో అభివృద్ధికి మంచి ఆరంభం జరిగిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# పంచాయతీల బలోపేతానికి సర్కార్ కృషి...

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**





**శంకరపట్నం,డిసెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం శంకరపట్నం మండలంలోని తాడికల్, అంబాలపూర్ గ్రామాల్లో జరిగిన పంచాయతీ నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారానే గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు. దేశ ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామాల అభివృద్ధికి పంచాయతీ పాలకవర్గాలు కృషి చేయాలని, ముఖ్యంగా పాలనపై దృష్టి పెట్టాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీల బలోపేతానికి కృషి చేస్తున్నదని చెప్పారు. పంచాయతీల నిధులను గత ప్రభుత్వం మాదిరిగా ఇతర పనులకు మళ్లించే ప్రసక్తే ఉండదన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు చేపట్టాలని, చేపట్టే పనుల్లో నాణ్యత లోపించకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందు వల్లనే ప్రజలకు పంచాయతీ ఎన్నికల్లో పట్టంగట్టారన్నారు. పంచాయతీ ఎన్నికల హామీల అమలు ద్వారా నూతన పాలకవర్గాల ప్రజల ఆదరణ పొందాలన్నారు. **తాడికల్ లో...**తాడికల్ గ్రామ సర్పంచుగా దుర్గపు సుజాత–తిరుపతి, ఉప సర్పంచ్ గా వెంగళ ప్రవీణ్, వార్డు సభ్యులుగా కర్నాల సౌజన్య, బత్తిని లత, ఆడెపు కొమురయ్య, ఆడెపు అజయ్, కీసర సౌజన్య, రానవేణి తిరుమల బొమ్మ వినోద్ కుమార్, సుక్కోసి మహేశ్వరి, ఊషకోయిల మహేష్, బత్తిని అనిల్, ఎండీ అజీమొద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ వారిచేత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణప్రసాద్, పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. **అంబాలపూర్‌లో...**అంబాలపూర్ గ్రామ నూతన సర్పంచ్ వడ్లకొండ వెంకటేష్, ఉప సర్పంచ్ గా పొన్నం మహేష్, వార్డు సభ్యులుగా దామెర ఆశయ్య, రానవేణి కుమారస్వామి,సముద్రాల అన్వేషణ, గుజ్జుల సంజీవరెడ్డి, గుడిసె కవిత, బుడిగె వైశాలి, సముద్రాల మమత ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణప్రసాద్, మండల పంచాయతీ అధికారి ప్రభాకర్, పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీలలో కొలువు తీరిన పాలకవర్గాలు















## సర్పంచులుగా బాధ్యతలు స్వీకరణ

**కల్లూరు, డిసెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్)** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం పల్లెల్లో పాలకవర్గాలు కొలువు తీరాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 17 తేదీలలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కల్లూరు మండలములో గెలుపొందున సర్పంచ్ అభ్యర్థులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మండల పరిధిలో వెన్నవల్లి సర్పంచ్ గా ఖమ్మంపాటి లక్ష్మి, మర్లపాడు సర్పంచ్ గా రాచబట్టి చిన్నకృష్ణ, చిన్నకోరుకొండి సర్పంచ్ గా బూదాటి గీతా నారపరెడ్డి, తెలగారం సర్పంచ్ గా ఎల్లమందల విజయలక్ష్మి, పోచవరం సర్పంచ్ గా కట్టా దనమ్మ, తాళ్లూరు సర్పంచిగా నాయుడు వెంకటకృష్ణ, పెద్ద కోరుకొండి సర్పంచ్గా దేవరపు నాగమణి, చెన్నూరు సర్పంచ్ గా జినిగు శ్రీనివాసరావు, ఎర్రబోయినపల్లి సర్పంచ్ గా పొట్రూ శ్రీనివాసరావు, లింగాల సర్పంచ్ గా వేము కృష్ణయ్య, యజ్ఞనారాయపురం సర్పంచ్ గా కంచపోగు సుజాత, ఓబుల రావు బంజర సర్పంచ్ గా మాలోతు అనురాధ నరసింహ, ముచ్చవరం సర్పంచ్ గా శీలం కోటేశ్వరి జములయ్య, పాయపూర్ సర్పంచ్ గా కోలేటి శ్రీను, చంద్రుపట్ల సర్పంచ్ గా కాటమనేని విజయలక్ష్మి వెంకటేశ్వరావు, రఘునాధ బంజర సర్పంచ్ గా కుక్క సుధారాణీ రాణ, పేరువంచ సర్పంచ్ గా కీసర నిర్మల మోహన్ రెడ్డి, ఎంవిపురం సర్పంచ్ గా బేబీ స్వరాజ్యలక్ష్మి, కొర్లగూడెం సర్పంచ్ గా మోదుగు నాగజ్యోతి, నారాయణపురం సర్పంచ్ గా గొల్లమందుల వెంకటేశ్వర్లు, గోకారం సర్పంచ్ గా గుగులోత్ శ్రీనివాసరావు, రాళ్ల బంజర సర్పంచ్ గా భూక్య రవీంద్ర నాయక్ ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శి లు ప్రమాణ స్వీకారం చేయించారు. మండల పరిధిలో 23 గ్రామపంచాయతీలో 12 గ్రామపంచాయతీలు బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు, ఐదు గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు, నాలుగు గ్రామపంచాయతీలు ఇండిపెండెంట్ అభ్యర్థులు ,రెండు గ్రామాల్లో ఏకగ్రీవమైన సర్పంచ్ అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేశారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల ప్రమాణస్వీకారానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పాల్గొని అభినందించారు. సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్,ఎంపీటీసీ సభ్యులు,ఆయా పార్టీల నాయకులు,మద్దతుదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నిధుల మంజూరుకు సహకరిస్తా...: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**





**మానకొండూర్,డిసెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కొత్త పంచాయతీ పాలకవర్గాలు కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం మానకొండూర్ మండలం చెంజర్ల, ఈదుల గట్టెపల్లి, ముంజంపల్లి గ్రామాల్లో జరిగిన పంచాయతీ నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ పాలకవర్గాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధితోపాటు సమస్యల పరిష్కారంపై ప్రజలు పెట్టుకున్న ఆశలు వమ్ము కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు. గ్రామాల్లో ఏపని చేసిన ప్రజల కోణంలో ఆలోచించి చేయాలన్నారు.గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని, పారదర్శకంగా పనిచేసే పంచాయతీలకు నిధుల మంజూరుకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. **చెంజర్లలో...** చెంజర్ల గ్రామ సర్పంచ్ గా గొల్లెన కనుకవ్వ–కొమురయ్య, ఉప సర్పంచ్ గా గడ్డి రేణుక–గణేష్, వార్డు సభ్యులుగా బొలబత్తుల లక్ష్మి–ఆంజనేయులు, బోళ్ల వేణుగోపాల్, బాసబత్తుల అనూష–వినోద్, దుద్దెల శంకర్, జిల్లెళ్ల శ్రీనివాస్, దాసారపు రజిత–రాజు, మూల రమేష్, బర్రె నియోమి–రమేష్, కానిగంటి సుమలత–ఆంజనేయులు, బుర్ర చంద్రాకర్, బోళ్ల స్రవంతి–ప్రసాద్ లు ప్రమాణం చేశారు. మండల పంచాయతీ అధికారి కిరణ్ కుమార్ వారిచేత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో మాన కొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, రేమిడి తిరుపతి, సాయిరి దేవయ్య, తమ్మిశెట్టి రాజేష్, కానిగంటి మల్లికార్జున్, రమేశ్,ముక్కిస సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. **ముంజంపల్లిలో...** ముంజంపల్లి గ్రామ సర్పంచ్ గా నందగిరి కనకలక్ష్మి–రవీంద్రచారి, ఉప సర్పంచ్ గా బత్తిని కుమార్, వార్డు సభ్యులుగా పాశం రేణుక, నెల్లి రాజు, ఏల్పుకొండ సుమలత, పిల్లి జమున, ములుగూరి ఎల్లయ్య, పిట్టల పర్షరాములు, నాగపురి మల్లేశం గౌడ్, ఏగోళపు రజిత, గోగూరి సతీష్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు.ఎంపీవో కిరణ్ కుమార్ వారిచే ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాశం కనుకయ్య, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, తిరుమల్ రెడ్డి, కోండ్ర సురేష్, కనకం అశోక్, వేగోళపు శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల శోభన్ రెడ్డి, రాజు, యాళ్ల నర్సింహారెడ్డి, చల్లా సంపత్, కుక్క శ్రీనివాస్, గాలిపల్లి సంతోష్, ముత్తోజు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

